# అయోధ్యాకాండ

## 1 వ సర్గ

అనుకోకుండా, యెదురుచూడకుండా, నా కొడుకును వెతుక్కుంటూ, మంచి సంబంధం కాళ్లకాడికొచ్చింది. దేవుడు నా మొరాలకించాడు, వీడిచదువు పూర్తి చేసేప్పటికి నా హత మారింది వీడినొక యింటివాడిని చేస్తే ఆ అత్తవారే చూసుకుంటారు తక్కినవన్నీ నాబాధ్యత తీరిపోతుంది అనుకున్నాడు దాశరధి తండ్రి కౌమారదశ సగం నడిచింది బాదరబందీ వదిలించుకోవాలంటే, డిటాచ్‌మెంట్ అలవరచుకోవాలి.

ముందస్తు బెయిల్‌లాగా తన ఫేవరైట్ కొడుకు దాశరధితో యీసువార్త చెప్పి, వాడి అశయం, అభిప్రాయం సేకరించాలి నాన్నా దాశరధీ! నీవీపెళ్లికి వొప్పుకుంటే నిన్నొక యింటివాడిని చేసి నాబాధ్యత తీర్చుకుంటాను కాళ్లకాడికొచ్చిన బేరం కాశీబోయినారాదు లక్ష్మి ఒక్కసారే తలుపు తట్టుతుంది సిరిరామోకాలొడ్డరాదు. నీచెల్లి పెళ్లికయిన అప్పునేనే తీర్చే అవకాశం అందింది నీవుద్యోగం, దాని లావా దేవీలు నీమామ గారే పూచీవడతారుట సుందరరామయ్యచూడు కూతురికి పెళ్లి చేసి అల్లుడిని మంచికీ పొజిషన్లో యిరికించాడు కూతురు ఆఫీసర్ భార్య అయింది ఆకిటుకులు నాకు తెలియవు నేనుభూమాతను నమ్ముకున్న వాడిని నీ అభిప్రాయం కావాలి అన్నాడు, తీరుబాటువేళ వాలుకుర్చీలో వాలివున్నాడు తండ్రి,

ఇప్పుడుద్యోగాలెవర్నీ వూరికేవరిచటం లేదు నాన్నా ఉద్యోగాల సంతర్పణాయెవరూ తలపెట్టటంలేదు. అవిదాగని

సత్యాలు, నాకు ఒకసారి ఆపెద్దమనిషితో మాటాడే అవకాశమిస్తే సరేనంటాను అన్నాడు పేవరైట్ కొడుకు దాశరధి.

అదేమంత సమస్యకాదు, నేను ఫిక్స్‌చేస్తా

2 వ సర్గ

కుర్చీలోస్థిరపడి మర్యాదలందుకున్న వెంటనే క్రిమినల్లాయరు పాయింట్ అందుకున్నాడు,

యే మడగాలని వున్నా సందేహించకుండా అడగచ్చు నేను నాబిడ్డకు పెళ్లిచేసేయాలనే తీర్మానించుకుని వచ్చాను అని నవ్వు మొహం పెట్టి, కొండమీదకోతినడిగినా తెచ్చియిస్తాను విలువైన దుస్తులు వేలికి రవ్వ వుంగరం గోల్డ్‌ఫ్రేమ్ కళ్లజోడు గంభీర ముద్ర హుందావున్నది కూచున్నతీరు చేతిక్రరా విలువైనదే.

యెదురుగా కుర్చీలో బుద్ధిమంతుని పోజులోకూచుని వున్న దాశరధి అన్నాడు కొండమీదికోతి అక్కర్లేదుగానండీ నన్ను అర్ధం చేసుకుని కోఆపరేట్ చేయాలి ఇపుడు చూడండీ స్టూడెంట్సునూస్టర్‌డిగ్రితో గుడ్‌బై చెప్పి ఉద్యోగం వేరెత్తక డాక్టరేట్ తెచ్చుకోవాలనీ, రిసెర్చ్ చేయాలని నేమ్ అండ్ ఫేమ్ సంపాయించాలనీ వాటితోనే రిచెస్ వస్తాయనీ వుబలాటపడుతున్నారు గమనించారా? అన్నాడు తాపీగా,

ఉన్నదండీ తెలుసు అంతభయ పడే అవసరం లేదు. నేను సూచించే దేమనగా, రిసెర్చ్ అయిపోగానే నామీద యెంత పెట్టుబడిపెట్టారో అంతా తీర్చేస్తాను. అప్పుయిస్తున్నాను అనిరాసి పెట్టుబడి పెట్టండి సాక్షుల్ని తెచ్చుకోవచ్చు,

మెరిసేకళ్ళజోడు ఫ్రేములోంచి వెలిగేకళ్లతో చూశాడు దాశరధిని అదసమంజసంగానే వున్నది మీరు రిలీజ్ చేసినపేప పేపర్లూ, అంగీకరించబడి పబ్లిష్ అయిన వాటినీచదివాను మరి పెళ్లిమాట తేల్చలేదే మీరు ప్రామిస్ తీసుకుని వెయిట్ చేయాలా సూటిగా ప్రశ్న లాపాయింటిలాగానే వున్నాది దూసుకొచ్చి! దాశరధిని గుచ్చింది.

దాశరధి నవ్వుచిందిస్తూ, అబ్బెబ్బె, నేనంత మరీ అన్యాయంగా మాట్లాడం లేదండీ మీరు నిశ్చయించిన రోజున మీ అమ్మాయి పెళ్లి జరిగిపోతుంది లాంఛనాలప్రస్తావనలేదు, యెత్తము. పెళ్లిగూడా అర్భాటంగా కాకుండా సింపుల్‌గా చేస్తే చాలు, విందుచాలు. గృహప్రవేశం ఎట్పాటిరా వుండవు మీ అమ్మాయి మీవదేవుంటుండి. నేను వచ్చి చూసిపోతూ వుం టాను అమె ముద్దుముచ్చటలూ వేడుకలూ మీరేచూసుకోవచ్చు నో అబ్జెక్షన్ నేను సెటిల్ కాగానే తీసికెళ్లి దగ్గరపెట్టు కుంటాను.

క్రైమ్ కేసు సాల్వ్ చేసి గెలిచినట్టు చూశాడు క్రిమినల్ లాయరు. అయునకు అన్‌టోల్డు వెల్తున్నది నేలమాళిగలో. అదీ దిలాసాకట్టుకుపోముగదా అది ఆలోచిస్తాడు.

తండ్రి నిట్టూరి, సంతోషించి లేచాడు ముగ్గురూ, ఖత్తు కలిపినట్టు కరచాలనం కావించుకున్నారు.

3 వ సర్గ

దాశరథికి సయానా మేనమామ మండర పూర్తి పేరు మంథర ధారి. ఆయనపెట్టేపెటకాలకూ, తంపీలకూ తట్టుకోలేక పోయిన బంధుపులు "ధారి" అనేది తీసేసి మంథర అని నిక్

నేమ్ పెట్టారు. వేణుమాధవుని వేణు అని పిలుస్తాము బిందు మాధవుని బిందూ అని పిలుస్తాము, పార్థసారధిని పార్థా! అని పిలుస్తాము పార్థ అంటే అర్జునుడు పార్థసారధి అంటే కృష్ణుడు, భాగీరథమ్మని భాగీ అని పిలుస్తారు చక్రధారిని చక్రియ్యా! అని పిలుస్తారు అలామారుతాయి పేర్లు.

మంధరకు పొంచివుండి వినే అలవాటున్నది. మంధర హిడింబాసురుడల్లే వుంటే పెద్దప్ప హిడింబిలాగా వుంటుంది. తమ్ముని చాలాగారం చేస్తుంది మంధర హాబీ పితాశ్రిజ్ఞం కరగ పెట్టటం అదే కీర్తి తెచ్చింది.

మంధర సాయంత్రం టీకప్పు పట్టుకుని వేడి టీ సేవిస్తూ, గొడ్లపాక చిమ్ముతున్న పనిమనిషితో నరసాలాడుతూనే, దాపునే పెద్దకిటికీ మండి కనబడేదృశ్యమూ, వినబడే శావ్యమూ! చూసి విని గ్రహించి తలపంకించాడు,

రాత్రి అందంభోజనాలయాక అప్పకెదురుగాకూచుని, కొసాకు ఆరిటాకుతో అన్నం స్వాహా చేస్తూ తు, చ, తప్పకుండా బీజ పోకుండా, తాను కన్నదీ విన్నదీ అభినయిస్తూ చెప్పాడు

తండ్రి కొడుకులు వీధులో మంచాలమిదున్నారు చల్లగాలికి హాయిననుభవిస్తున్నారు కుట్రతెలియదు తెలుసుకోవాలనీలేదు,

అక్కా! నిన్ను సంప్రదించకుండా. తండ్రి కొడుకూ సంబంధం సెటిల్ చేసేశారు. మనం నిశ్చయించిన సంబంధం కేన్సిల్ చేస్తారు. నువ్వు నామీదనమ్మక ముంచి, నాతమ్ముడు తనమేనల్లుడికి దివ్యమైన సంబంధం చూస్తాడు. నాకురంభ

వంటి కోడలు వంటెడు బంగారంతో వస్తుంది అలిమెడంట్లు తోమి. మోపెడు బట్టలుతుకుతుంది దానిమీదనే స్వారీచేస్తాను అని గంపెడాశతో సంబంధం చూడమని నాకప్పగించావా, నేను నిశ్చయితాంబూలాలిప్పిద్దామని అనుకుంటుంటే అంతా బూడిదలోపోసిన పన్నీరైంది. నీకలలుకల్లలు కాబోతున్నాయి అనిపళ్లు లెక్కించటం మొదలెట్టాడు మంథర,

సంగతేమిటో చెప్పుముందు ఒకరికిద్దరమున్నాము, అని తేలిగ్గా అని సెయ్యి ఒంపుకుని భోజనం కనిస్తున్నది దాశరథి తల్లి సైడుబియ్యం అన్నంవండితే వాళ్లిద్దరికి సరిపోతుంది గొడ్డుమాంసంవేయించి వచ్చాడి చేస్తే ఒకపూటకిచాలు తుంది పెరుగుపోసుకోటమే వేసుకోట మెరగరు యిద్దరూ.

మంథర చెప్తుండగాపురెక్కింది అప్పకి చల్లారిపోతున్న జ్వాలమొగసనదోసవట్టయింది లాంఛనాలుండవుట.

వేళ్లనాకి విస్తరిముడిచాడు మంథర మరచెంబెడు నీళ్లు యెత్తిపోసుకుంటూ గటాగటాతాగేశాడు.

చూద్దాంరా మంథరా! వాళ్ళిద్దరూ యెలాగెలుస్తారో వాళ్ళ మాటే ఖరారైందంటే వాడునాకొడుక్కదు, నేనివాడికి తల్లిని గాను అని శపథం పట్టి విస్తరిమడిచింది అప్ప కైకమ్మ అని బిరుదు పొందిన అప్పను చూసి సంతోషించాడు మంథర. ముప్పతిప్పలు పెట్టి, మూడు చెరువులనీళ్లుతాగిస్తుంది.

## 4 వ సర్గ

మరునాడు సభతీర్చారు వివాహం స్థిరపరచబోతున్నారు నే శుభవార్త తల్లిచెవినవేశాడు శండ్రి. మెచ్చిమేకతోలు కప్పు తుందని యెదురుచూస్తున్నాడు.

తల్లిజేవురించిన మొహం చూసి. పాము బుసలుకొడుతున్నట్టున్న ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసలు చూసి. యీప్రోజెక్ట్ సక్సెస్ కాదేమో! అనుకుంటూ చూస్తున్నాడు దాశరధి యెందుకైనా మంచిదని బనియన్‌లోపల స్టీలుకవచం ధరించేవచ్చాడు సభకి.

మాటమాత్రం నాతో అనకుండాయెలా నిశ్చయించారు అన్నది అసలే ఆమె యెరుపు బి.పి వున్నది, అందువల్ల రక్తవేగం హెచ్చి, మొహంలో యెరుపు గూడు కట్టుకున్నది. యెర్రని మొహం మీద నల్లని జుట్టుపడిగాలికి కదులుతున్నది.

ఇంకానిశ్చయించలేదు, ప్రిలిమినరీ హియరింగాలాగా విన్నవన్నమాట తీర్పునిదే. అని నవ్వాలని చూశాడు తండ్రి.

నేను సంబంధం చూస్తున్నానని మీకిద్దరికీ చెప్పేవుంచానే. మీరూ అలాగే వేరే సంబంధం చూశామని నాతోఅనక్కర్లేదూ. ఒంటెడునగలూ ఒలిచి యిచ్చి అమ్మమని, ఆడబ్బుతో వీడికి మాస్టర్‌డిగ్రీ వచ్చేట్టు చూసి, పసుపుతాడుకి పసుపుకొమ్ము కట్టి మెళ్లోవేసుకుని, కాలంనెట్టిందిలా చూడబడటానికా నాకధికారం లేదని చెప్తున్నారు, సరిగా వినబడటం లేదేమోనన్నట్లు గొంతు వాల్యూమ్ హెచ్చించింది తల్లి.

అనగలన్నీ నారెక్కల కష్టంమీదే నీవంటి మీదకెక్కాయి నల్లపూసలగొలుసూ, నల్లపూసలుగూడా నేనేకొనిచ్చా తనమాట నెగ్గదేమోనని బాధకలిగింది తండ్రికి.

అయితేనేం పెళ్లిలో నాకనియిచ్చినవి నావే నాకేచెందుతాయి. నాకధికారమున్నది. ఇవ్వను అనచ్చు కాని అడిగించు

కోకండా నేనే దూసి యిచ్చను. అని బుస కొట్టింది తల్లి కాటు వేస్తుందేమో నాగేంద్రమ్మ అని భయపడ్డాడు తండ్రి. రిజస్ చేశాడు న్యాయంచూడూ ఇద్దరికి నచ్చిన సంబంధమిది చేసుకునేది దాశరధే వాడికోర్కెతీరుస్తాడా పెద్ద మనిషి పేరూ ప్రఖ్యాతి తెచ్చుకుంటాడు నీకొడుకు పెళ్లికి హాజరౌతామంతే, మనచేతిదేమి వదలదు. పిల్లబాధ్యత తండ్రిదే రాజీకుదరాలని ఆశతో అన్నాడు,

ఈ మోసానికేం, ఇదివరకు రెండుసార్లిలాగే బురిడీవేసి మీమాటే నెగ్గించుకున్నారు ఆవియ్యాలవార్ని చూశాను మొదటి వియ్యమూ మీరే యెన్నికచేశారు. ఇలాగే అన్నీ వారేభరిస్తారని నానెత్తినబుట్టబోర్లించారు, అంతా తారుమారై ఆస్తి సగం అమ్మేయాల్సివచ్చింది కోడలు నసపెట్టేది తప్పితే అన్నం పెట్టేదా? అల్లుడు సరేసరి మీవేపే చాలాఆస్తివున్నట్టు యింద్రజాలం చేశారు వైభవంగా పెళ్లి జరిపించుకుని అన్నీలాంచనాలూ లాక్కున్నారు కాని కూతురు రోగంరొష్టుతోపాటు దాని మొగుణ్ణీ, కన్నబిడ్డను చూసినట్లు నేనేచూడాల్సి వచ్చింది కలవారేగా, కనీసం డాక్టరుబిల్లన్నీ చెల్లిద్దామనితట్టలేదు ఈ సంబంధంలోనూ యేదో మోసమున్నది మలామాపూసి తళతళలాడిస్తున్నారు, నేనొప్పుకోను నాసహకారముండదు అనికుండపగలేసింది నాగేంద్రమ్మతల్లి మాతృదేశం నించివేరుపడిన నాయకునిలాగా చేయిఆడిస్తూ ఖరాఖండిగా చెప్పింది,

తండ్రికి బీపి అందుకున్నట్టున్నది. సహకరించకయేమి చేయదల్చావూ? అన్నాడు.

మొదటినించీ మీరు నాకివ్వాల్సిన అధికారమివ్వనేలేదు అంతా మీగుప్పిట్లోనే పెట్టుకున్నారు, వంటకీ, కావిలికీ అత్తె సర్లెక్కించటానికి. వచ్చేపోయేవాటికి వడ్డించేందుకే పనికి వచ్చాను అంటుండగానే వుద్రేకిలాగావున్నాదిలాగా అయిలేచి నిలడింది తళతళలాడే తాచు తోక తొక్కిన వానియెదుట నిల బడినటున్నది సభికులకి,

యేమి చేస్తానా? పెళ్లికిరాను సరీగ్గా ముహూర్తసమయా నికి భావిలోపడిచస్తాను చూతురుగాని నాతడాఖా అంటుండగా పెద్దజుట్టుముడి విడిబడి వెన్నంతాకప్పింది. పొడుగాటి కొంగు అందుకుని దులిపి యడమవేవుదోపింది, మొహం వుబ్బరించి కళ్లు పెద్దవైనై.

తమ్ముడు మంధర సద్ది చెపుతున్నట్టభినయం పట్టాడు.

ఆవేశపడకు అక్కా నీకిష్టంలేని సంబంధం స్థిరపరచరు పెళ్లిజరగదు దాశరధి అలాటివాడుగాదు నేచెప్తున్నాగా స్తిమిత పడు కూచో, అని కూచోపెట్టబోయాడు.

తండ్రి అనుమానంగా చూశాడు ఈమంధరే యీపెటకం పెట్టింది నాయింటజేరి మేసేస్తూ, పిత్రార్జితమూమిగుల్లుకోలేదు. అడవాళ్లను వెంటేసుకుని కాశీరామేశ్వరాలు యాత్రలు చేయించి తెస్తే దేముడు మెచ్చాడా? అనిమనసులోనే అనుకున్నాడు పౌరుషం పొంగింది. నిలబడి.

ఆ చేసేదేదోయిప్పుడే చేసేయి. మేలుచేసినదానికాతావు. అని కళ్లుచిన్నవి చేసి, మొహం చిట్లించి కత్తులు విసురు తున్నట్టు భార్యవంకచూశాడు.

దాశరథి నోరుదెంచి అవాక్కయి పోయాడు తండ్రికి యింతరక్తపోటున్నదని తెలియదు లేచివెళ్లి శాంతపరుస్తూ తండ్రిని కూచోబెట్టాడు.

ఉద్రేకపడిమాటలనుకోరాదు నాన్న. అందరిఒప్పుదల మీదే తాంబూలాలు పుచ్చుకుందాము ఇదిచాలా చిన్న విషయం మేడ అమ్మకమా, పొలాలు తాకట్టు పెట్టటమా.

కొడుకు దాశరథి తండ్రి పక్షమేనన్నట్టుతోచింది తల్లికి. సంబంధం తిప్పేద్దాము అనలేదు తాంబూలాలు పుచ్చుకుందాము అన్నాడని గమనించింది. అర్జునుడు భీష్ముడి మీద శరంవర కురిపించినట్టు, దెప్పుళ్లు సూటిపోటీలు దూషణ, తిరస్కారాలు తూట్టుపడేట్లు విసిరి షక్రోషం పుట్టి కొడుకుమీదకి పోయింది. నాగేంద్రమ్మ.

తల్లిని తీసికెళ్ళి కుర్చీలో కూచోపెట్టాడు దాశరధి.

స్తిమితపడమ్మా! నీ ఒప్పుదలమీదే యేదైనా జరిగేది. అన్నాడు యింకా రెచ్చిపోయింది ఈ సంబంధం తిప్పేస్తున్నా మనలేదు దాశరథి పూనినట్లు అయిందామె స్థితి వూగిపోయింది

అడ్రాయింగ్‌రూమ్ కెదురుగానే పెద్దబావి మంచినీళ్లే పూలతోటకు, కూరల పాదులకు అరటిచెట్లకీ, కొబ్బరి, నిమ్మ చెట్లకి నీళ్లు తోడిపోస్తారు.

రివ్వన అటుగాపోయింది బావివళ్లెం యెక్కి బొడ్డు తాకింది దాశరథి, మంథర వరుగెత్తుకొచ్చి చెరోరెక్క గట్టిగా పట్టుకుని లాక్కొచి బలవంతంగా కుర్చీలో కూచోబెట్టారు.

దాశరథి నవ్వు మొహంతో అన్నాడు. చూడమ్మా ఉద్వేగపడకు నీవు ఒప్పుకుంటేనే యీపెళ్ళి జరుగుతుంది నీకిష్టంలేక పోతే, సరిగావిను, యింతటితో యివాళ్టితో నాపెళ్ళి ఆగిపోతుంది ఇంకజరగనే జరగదు. బాగా ఆలోచించుకో. నీతమ్ముడిని సలహా అడుగు సరిగానే సలహాయిస్తాడు అని పోయితన కుర్చీలో కూచున్నాడు దాశరథి.

అక్కడ తక్కిన నాలుగుకుర్చీల్లో కూచునివున్న పెద్ద మనుషులు దాశరథి మాటలు విని స్టన్ అయారు. మెల్లిగాలేచి వెళ్ళిపోయారు ఒకరినొకరు చూసుకుంటూ వెళ్లారు.

తల్లికి నాపెళ్ళి ఆగిపోతుంది ఇంకజరగనే జరగదు అనే వాక్యాలు సరిగా అర్ధంగాలేదు. సంబంధం తప్పిస్తున్నారని అర్ధమైంది ఆయాసం అణిగిపోయింది లేచి యెవర్నీ చూడకుండా వంటిటోకిపోయింది.

రామాయణంలో యేకాండ ఎక్సైటింగావుంటుంది? రిసెర్చ్‌స్కాలర్ శర్మ అడిగాడు.

అయోధ్యా కాండే ఎక్సైటింగావుంటుంది. పాషన్స్ యెలా పైకి వస్తాయో, పాషనేట్ పీపుల్ క్రైసిస్‌లో యెలా బిహేవ్‌చేస్తారో సరిగావర్ణించాడు ఆదికవి.

అసలు రామాయణం చదవటమెందుకూ?

శాస్త్రినవ్వాడు రామాయణమంతావిని రాముడికి సీతేమౌతుంది అన్నాడట నీవంటివాడు రామాయణ మహానదిలో, కాండలు మహాద్వీపములు, అయితే సర్గలు కల్లోలం లేవదీస్తే అలలు అన్నాడోకవి. సముద్రంలో పోల్చలేదు, నదిలో మునిగినట్టే రామాయణంలోనూ మునగాలని భావం క్లీన్ చేస్తుంది రామాయణం.

ఇంతకూ దాశరథి కథయేమైంది? తెలియలేదు, అన్నాడు కుర్చీలో స్థిరపడిన శర్మ.

దాశరథి పెళ్లి ఆగిపోయింది మంచి ఉద్యోగమూ లభించలేదు అపుడే పాకిస్తాన్ ఇండియా మీదికి దాడిచేసింది, దాశరథి అప్లైచేశాడు ఆర్డర్సువచ్చాయి తల్లికితండ్రికి ఆర్డర్సు చూపించి వెళ్లాలి వెళుతున్నాను ఉద్యోగం పురుషలక్షణం అదిలేకపోతే మెదడుపాడౌతుంది అని నవ్వి వెళ్ళిపోయాడడవులకి తమ్ముడు లక్షణ్‌కుమార్, వచ్చిచ్చిన్నంగా తిరిగేవారితోనూ మఫియాల తోనూ స్నేహం చేయుటం వల్ల, అడవులలో అన్నల మధ్య వున్నాడంతకుముందే. బౌద్ధులు క్రిస్టియానిటీకి దోహదంచేసి అన్న వచ్చేచోట విప్లవ బీజాలుచల్లాడు. దండకారణ్యం నుంచి సీతాన్వేషణకు బయలుదేరిన రాముడల్లే, దాశరథి నార్తిండియాలో తిరుగుతూ, దేశరక్షణ కోసం శ్రమిస్తూ, యెక్కడైనా సీతాదేవి కంటబడకపోతుందా అని ఆశిస్తూ వుండిపోయాడు దాశరథి.

రామాయణం అయోధ్యాకాండతోనే మొదలౌతుందని ఒక గ్రేట్‌రైటరన్నాడు. జీవుడు పోరాటం సలపటానికే భూమి మీద పుడతాడు అని అర్థంట రాముడు చిన్నప్పుడూ పోరాటమే సలిపాడు చివరికి పెద్దపోరాటం అజ్ఞానంతో దాశరథి అంతే. అని నవ్వాడు శాస్త్రి.

బలేదాశరథి, గట్టివాడే హీరో, అలా అంటూ లేచి షెల్ఫ లోని రామాయణ గ్రంథం అందుకుని ఓపెన్ చేయగానే అయోధ్యాకాండ అనే అక్షరాలు కంటబడ్డాయి.

నవ్వుతూ శాస్త్రికి చూపాడు శర్మ